




# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్
1-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 152

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

- నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు
- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- ఏసిపికి తనను విచారించే అధికారమే లేదు
- జూబ్లీహిల్స్ ఏసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి

జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు.

మిగతా 2లో

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం

తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా

ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి

అన్యయాం జరిగిత బిజెపి ఎంపిలదే బాధ్యత

మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,ప్రభాత సూర్య :** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను

మిగతా 2లో



అమెరికాతో ఒప్పందంపై

## తొందరలేదు

ఇయూతో ఒప్పందంతో దేశానికి మేలు

అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం

వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ వెల్లడి

మిగతా 2లో

## బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

మరోమారు అమెరికాకు తప్పని షట్‌డౌన్



# రాజగోపాల్ రెడ్డి పార్టీ పెడతారా?

కాంగ్రెస్ లో ఫైర్ బ్రాండ్ గా మారిన మునుగోడు ఎమ్మెల్యే

నియోజకవర్గంలో సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారనే ఆరోపణలు

తరచూ సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో సీనియర్ నేత

**ఎమ్మెల్యే తీరుపై రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఫైర్‌బ్రాండ్‌గా మారారు. ఒకప్పుడు పీసీసీ అధ్యక్ష పదవి కోసం, ఇప్పుడు మంత్రి పదవి కోసం ఆయన చేయని ప్రయత్నం లేదు. అయినా.. తన ఆకాంక్షలు నెరవేరకపోవడంతో రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ఈ క్రమంలో పలుమార్లు సొంత పార్టీ ప్రభుత్వంపై కూడా విమర్శలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో తన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండడంతో రాజగోపాల్ రెడ్డి కొంత తగ్గుతున్నారుగానీ.. లేదంటే దూకుడు మరోలా ఉండేదన్న అభిప్రాయాలు ఆయన వర్గీయుల నుంచి వినిపిస్తుంటాయి.

**ప్రభాత సూర్య తెలంగాణ బ్యూరో**

అయినప్పటికీ ఆయన అడపా దడపా కాంగ్రెస్ సర్కారును ఇరుకున పెట్టేలా మాట్లాడుతుంటారు. ప్రభుత్వ వైఫల్యాలపైనా పదునైన వ్యాఖ్యలు చేస్తుంటారు. నిరుద్యోగులకు మద్దతుగా అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి నివాళులర్పించిన సందర్భంగా కూడా రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.

- మిగతా 2వ పేజీలో

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు



స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ

రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి

కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో తదుపరి

- మిగతా 2వ పేజీలో



# ముగిసిన జనజాతర

గద్దెలు వీడిన అమ్మవార్లు.. చిలకలగుట్ట చేరిన సమ్మక్క

జయజయధ్వానాలతో వీడ్కోలు

ఇళ్లకు పయనమైన భక్త జనం

**మేడారం,ప్రభాత సూర్య :** మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది.

8లో



# చర్లపల్లి వద్ద విషాద ఘటన

తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

రైలుకింద పడి బలవన్మరణం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపు తోంది.

2లో



నేడు పార్లమెంట్ ముందుకు

# కేంద్ర బడ్జెట్

ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం

ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్

ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు.

# చర్లపల్లి వద్ద విషాద ఘటన

రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి - ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.

తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

# బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

**వాషింగ్టన్,(ప్రభాత సూర్య):** అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగియడంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచి పోనున్నట్లు అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ లోకి వెళ్లిపోయింది. 2026 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఆమోదించడానికి అర్ధరాత్రి వరకూ గడువు ఉన్నా.. ఆ లోపు దాన్ని కాంగ్రెస్ ఆమోదించలేకపోయింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువును కాంగ్రెస్ దాటవేయడంతో ప్రభుత్వం శనివారం పాక్షికంగా షట్ డౌన్ అయింది. దీంతో పలు సేవలు నిలిచిపోబోతున్నాయి. షట్‌డౌన్ స్వల్పకాలికంగా ఉండవచ్చని సెనేటర్లు చెబుతున్నారు. మరోవైపు గడువుకు ముందు బడ్జెట్ పై ఎలాంటి ఒప్పందం కుదరకపోవడంతో, తాత్కాలిక లేదా పూర్తి-సంవత్సర నిధుల చర్యను కాంగ్రెస్ ఆమోదించే వరకు కీలకం కాని పలు ప్రభుత్వ కార్యకలాపాల్ని నిలిపేస్తున్నారు. సభ తిరిగి సమావేశం అయ్యాక సెనేట్ మద్దతు ఉన్న ఒప్పందాన్ని ఆమోదించడానికి తగినంత మద్దతును కూడగట్టడానికి చట్టసభ సభ్యులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ?. అమెరికాలో దాదాపు మూడో వంతు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రక్షణను నిర్వహించే అనేక ఏజెన్సీలలో షట్‌డౌన్ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విభాగాలు రాత్రికి రాత్రే షట్‌డౌన్ ప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించాలని భావించాయి. కానీ ఇది తాత్కాలికమేనన్న అంచనాలతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాయి. వచ్చే వారం ప్రారంభంలో కాంగ్రెస్ ఊహించిన విధంగా ప్యాకేజీని ఆమోదిస్తే, కొన్ని రోజుల్లో నిధుల పునరుద్ధరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. షట్‌డౌన్ కొనసాగితే మాత్రం పదివేల మంది ప్రభుత్వ కార్మికులు జీతం లేని సెలవును ఎదుర్కోవలసి రావచ్చు, లేదా నిధులు అందేవరకు జీతం లేకుండా పని చేయాల్సి రావచ్చు.

# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(ప్రభాత సూర్య):** ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు.

# రాజగోపాల్ రెడ్డి పార్టీ పెడతారా?

ఆయన కాంగ్రెస్‌పై అసంతృప్తితో ఉన్నారని, పార్టీ మారుతారని ప్రచారం జరిగింది. రాజగోపాల్ రెడ్డి గతంలో వెళ్లి వచ్చిన బీజేపీలోకే మళ్లీ వెళ్తారని, బీఆర్ఎస్ లో చేరతారని కూడా అన్నారు. అంతేకాకుంగా.. రాజగోపాల్‌రెడ్డి ఓసారి ఏపీలోని గుంటూరుకు వెళ్లారు. ఆయన వెంట కార్ల కాన్వాయ్ పెద్ద ఎత్తున వెళ్లడంతో ఆయన ఏకంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కలిసేందుకు వెళ్తున్నారని, అదే పార్టీలో చేరుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.

**అవన్నీ పుకార్లే..**

తనపై వస్తున్న ఆరోపణల్ని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఖండిచారు. తాను పార్టీ మారబోనని, అవన్నీ పుకార్లేనని తేల్చి చెప్పారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే గిట్టని వారే తాను పార్టీ మారుతానంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తాను కొత్త పార్టీ పెడుతున్నట్టు, ఎమ్మెల్యే పదవికే రాజీనామా చేస్తున్నట్టు పుకార్లు పుట్టిస్తున్నారని, తానంటే గిట్టని వ్యక్తులే ఇలా చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తన ఇమేజ్‌ను తగ్గించేలా ఫేక్ న్యూస్ వైరల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు మంత్రి పదవి రాకపోవడం వల్ల ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని అంటూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. తాను ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తున్నానే తప్ప,




ప్రభుత్వానికి, పార్టీకి ఎప్పుడూ వ్యతిరేకంగా మాట్లాడలేదని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచే గెలుపొందానని, కోమటిరెడ్డి ఫ్యామిలీ అంటేనే కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతున్నట్టు కొత్తపార్టీ పెడుతున్నట్టు జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మ వద్దన్నారు. ఇదిలా ఉండగా మునుగోడు నియోజకవర్గంలో రాజగోపాల్ రెడ్డి సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. వైన్స్ షాపుల విషయంలో ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయాలతో అక్కడ పెద్ద వివాదమే నడుస్తోంది. వైన్స్ షాపులను తాను సూచించిన సమయాలకే తెరవాలంటూ రాజగోపాల్ రెడ్డి హుకుం జారీ చేయడం వివాదానికి కారణమయింది.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్‌కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే.. 'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు.


## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

**న్యూఢిల్లీ,(ప్రభాత సూర్య):** ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు. ÷ూగా, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విషయంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను. కానీ ప్రస్తుతం మేము అమెరికాతో ఒప్పందం చేసుకోకూడదని అనుకుంటున్నాము. ఆ దేశంతో ఒప్పందం ముగించాలనే ఆలోచిస్తున్నాము అని గోయల్ అన్నారు. ÷నడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఏడాది మార్చిలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కెనడాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే అవకాశముందని గోయల్ తెలిపారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుల్మోహన్ పార్క్ నేతాజీ నగర్ లో శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో ఆలయ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీ లో తెల్లవారుజామున బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం విగ్నేశ్వర పూజలతో ప్రారంభమై హనుమాన్ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన వేద బ్రాహ్మణులు హోమం నిర్వహించారు. కాలనీవాసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు వేలాదిమంది హాజరై ప్రత్యేక పూజలు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఉరిటి వెంకటరావు, రాగం మల్లికార్జున్ యాదవ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, సురేందర్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆశనోళ్ళ వెంకటేష్ గౌడ్, కోశాధికారి రామేశ్వరం రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్ ముదిరాజ్, ఎం. సంతోష్ కురుమ, ఆర్ రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శిలు ఎం మహేష్ కురుమ, బుచ్చన్న, ఉప్పరి దయాసాగర్, కార్యనిర్వాహక కార్యదర్శిలు లావా చారి, యాదగిరి సాగర్, ఎం శ్రీను కురుమ, సాంబరాజు, కార్యవర్గ సభ్యులు పి. నర్సిరెడ్డి, సోమేశ్ రెడ్డి, డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యుత్ అధికారి పురస్కార గ్రహీత ఏఈకి యాదవ సంఘ నేతలు సన్మానం




**యాదాద్రి భువనగిరి, జనవరి 31(ప్రభాత సూర్య):** విద్యుత్ సేవలలో విశేష ప్రతిభ కనబరిచిన చౌటుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్ యాదవ్ భువనగిరి జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర వేడుకలలో జిల్లా స్థాయి ఉత్తమ అధికారి పురస్కారంను జిల్లా కలెక్టర్ హనుమంత రావు,ఎస్పి ఆకాంక్ష యాదవ్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం చౌటుప్పల మండల, పట్టణ యాదవ సంఘ కమిటీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సతీష్ యాదవ్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఉత్తమ అధికారి పురస్కారంను రావడంపట్ల హర్షంవ్యక్తపరుస్తూ శాలువతో ఘనంగా సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో గుండెబోయిన అయోధ్య యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్,గంగనబోయిన వెంకటేష్ యాదవ్, గజ్జి పాండు యాదవ్,నల్ల గణేష్ యాదవ్, ఆవుల ఏసు యాదవ్,ఆవుల మల్లయ్య యాదవ్,గుండెబోయిన వేణు యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్,గుణమోని బాలకృష్ణ యాదవ్, బద్దుల సుధాకర్ యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సూపర్వైజర్లు, బీఎల్వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 31:** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ఐఆర్ ) ప్రక్రియను నిర్ణీత గడువులో వేగవంతంగా, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేసేందుకు సూపర్వైజర్లు, బీఎల్వోలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసేలా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ మ్యాపింగ్‌లో ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఈఆర్వోలు (ఈఆర్ఓఎస్ ) సమగ్ర పర్యవేక్షణ చేపట్టి, ప్రక్రియ సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేస్తామని తెలిపారు. బీఎల్వోలు, సూపర్వైజర్లకు స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, క్షేత్రస్థాయిలో ప్రక్రియ వేగంగా సాగేలా పర్యవేక్షణను మరింత పటిష్టం చేశామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కెవిపిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన హత్నూర ఎస్సై



**ప్రభాత సూర్య నర్సాపూర్ జనవరి 31:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పోలీస్ స్టేషన్లో కెవిపిఎస్ నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం హత్నూర గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్. నల్లోల్ల ఎల్లయ్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కులవేక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల నాయకుడు శేఖర్ మాట్లాడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలకడం అంటే క్యాలెండర్ మార్పు మాత్రమే కాదు ఆలోచనల పరిణామంలో కూడా మార్పు రావాలని, మహనీయుల బాటలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరుకుంటూనాన్నుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కే.నాగేష్,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పొట్లగళ్ల ప్రవీణ్, తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి నర్సాపూర్ అధ్యక్షుడు మీనంపల్లి శ్రీశైలం,నాయకులు కే వంశీ,రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించినలి సబ్ కలెక్టర్,నారాయణ్ అమిత్ , డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ జనవరి 31:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా బ్యాలెట్ బాక్సు ల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రమైన అవంతిపురం మార్కెట్ గోదాములను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అవసరమున్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాలులో బయట బారికడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మిర్యాలగూడ రూరల, ఒన్, టూ టౌన్ పోలిస్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, నాగభూషణరావు, సోమనర్సయ్య, తదితర అధికారులు, సిబ్బంది ఉన్నారు.



వంచనగిరి సమ్మయ్య అంతిమ యాత్రలో

# పాల్గొన్న వైశాలి లింగన్న

**ఘన్ పూర్, జనవరి 31(ప్రభాత సూర్య):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్ పూర్ మండలం నాగవీది గ్రామానికి చెందిన వంచనగిరి సమ్మయ్య తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారన్న వార్త తెలియగానే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైనాల లింగన్న అక్కడికి చేరుకొని పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో సాంబయ్య, మల్లేష్,రాజు , లింగయ్య , సత్తెనపల్లి శంకర్,కొడుకుల రాజు, అనీల్ కుమార్, శివ , రమేష్ , సతీష్, అశోక్, బంధుమిత్రులు గ్రామస్తులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ఘనంగా జయంతి వేడుకలు ఇర్వహించిన కొల్లూరి భరత్







**రామచంద్రపురం జనవరి 31ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ లో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్దర్ కూతురు వెన్నెల,ప్రముఖ అంబేద్కర్ రిస్ట్ జేబీ రాజు,సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెరిపేటి జైపాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కొల్లూరు భరత్ ఎంతో పోరాటం చేసి ఇక్కడ గద్దర్ విగ్రహం ఏర్పాటు చేశారని కొనియాడారు. గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ గద్దర్ కు సంబంధించిన కార్యక్రమం ఏదైనా కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని తప్పకుండా హాజరవుతానని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా హాజరయ్యారు.

## యూరియా బుకింగ్ యాప్ ను ఎత్తి వేయాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




**మిర్యాలగూడ, జనవరి 31 :-( ప్రభాత సూర్య):** యూరియా బుకింగ్ చేసే యాప్ ను ఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్ట్ కింద ఆరు జిల్లాలను ఎంపిక చేసి ఆయా జిల్లాల నుంచి యూరియా బుకింగ్ యాప్ ద్వారా చేసే ప్రక్రియ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎక్కువ శాతం చదువు లేని వారు ఉన్నారని, వారందరికీ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసే విధానం తెలియక అవస్థలు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఈ విషయంపై ఆలోచించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. కౌలు రైతులకు, పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులకు యూరియా తీసుకోవాలంటే ఏ విధంగా లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. యాప్ ను ఎత్తివేసి రైతులకు అవసరం ఉన్న యూరియాను సరఫరా చేయాలని కోరారు. ఒకవైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించగా పోరాటాలు చేస్తుంటే వ్యవసాయం చేసే సమయంలో సైతం యూరియా కోసం పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డి.మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ఎం..రవినాయక్, పాండు, మల్సూర్ పాల్గొన్నారు.



## రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 31(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సుఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సంస్థాన్ నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. సందర్భంగా మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 13వ తేదీ శుక్రవారం రోజు రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అయితాయి. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సంస్థాన్ నారాయణపురం గ్రామం నుండి రాచకొండ దర్గా వరకు గంధం ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాల పెద్దలు,పత్రిక విలేకరులు గంధం ఊరేగింపులో పాల్గొంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్, వార్డ్ మెంబర్ పందుల యాదగిరి గౌడ్, రాపర్తి బుచ్చయ్య గౌడ్, గార్లపాటి వెంకటేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మహమ్మద్ హర్షద్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్,ఎస్టీ సెల్ మండలం నాయకుడు ఆంబోత్ రాముల్నాయక్, మహమ్మద్ రియాజ్ షరీఫ్,గ్రామప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ శ్రీ రామలింగేశ్వర స్వామి 93వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 31(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం 93వ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ సుర్వి యాదయ్య, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, గునిగంటి రాజు గౌడ్, శికిలమెట్ల సాయి, సాదక్ ఖురేషి, వీరమల్ల వినోద్, చిలుక రాజు విజయ్, సుర్వి గోపి, మహమ్మద్ మతిన్, షేక్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ వారం అన్నదానం....

చందానగర్ ప్రభాత సూర్య : హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్, కొండా ప్రియాంక పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 2000 మంది పై గా పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమానూలు అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



### పట్టుదలతో చదువితే అనుకున్నది

# సాధించడం కష్టం కాదు







**డా. సుగుణ పదవీ విరమణ సభలో ఒరిస్సా ప్రభుత్వ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమీషనర్, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల డైరెక్టర్ జనరల్ పి.అన్వేషరెడ్డి.**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధనలు : ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.**

**డా. సుగుణ సేవలు అభినందనీయం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి.**

**ఉపాధ్యాయులకు ఆదర్శనీయం జిహెచ్ఎం డా. సుగుణ : రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు.**

**రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ డా. సుగుణ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన అధికారులు, విద్యార్థులు**

**గండిపేట్ : సూర్యా ప్రతినిధి:** ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న రంగంలో రాణించాలంటే పట్టుదలతో చదువితే అది ఏ మాత్రం కష్టం కాదని, ఎంతో సులభతరంగా మారుతుందని ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమీషనర్ మరియు స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల డైరెక్టర్ జనరల్ పి. అన్వేషరెడ్డి, ఐఎ ఎస్ అన్నారు. అందుకోసం 9వ, 10వ తరగతి నుంచే విద్యార్థులు దిశ నిర్దేశం చేసుకోవాలని సూచించారు. శనివారం రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆ పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ డాక్టర్ ఎం. సుగుణ ఆత్మీయ పదవీ విరమణ సభలో ఆమె రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు,



విద్యాభారతీ దక్షిణ దక్షిణ మధ్యక్షేత్రం సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, హైకోర్ట్ న్యాయవాది, మాజీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అద్యక్షుడు యుగేందర్ రెడ్డి తదితరులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్వేషరెడ్డి, ఐఎఎస్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లి డా. సుగుణ కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. రాజేంద్రనగర్ హైస్కూల్లో చదువుకుంటున్న వెయ్యి మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులను ఆమె సొంత బిడ్డలా విద్యలో రాణించాలని నిరంతరం శ్రమించారని, 36 ఏళ్ల ఉద్యోగ సర్వీసులో పాఠశాలనే ఇల్లుగా , అక్కడ చదువుకోవడానికి వచ్చు విద్యార్థులే తన పిల్లలు భావించి ఆమె తన కర్తవ్యాన్ని నిర్వర్తించారని చెప్పడానికి సర్వీసులో ఇంకా మిగిలి ఉన్న 700 పై చిలుకులు సెలవులు దర్శనమన్నారు. విద్యార్థులు ఆందోళన పడకుండా పాఠశాలలో బోధించే విద్యను ఇష్టంగా నేర్చుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకోవడం పెద్ద సమస్య కాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న లక్ష్య సాధన కల నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువు, క్రీడలు, నాట్యం, చిత్రలేఖనం ఏదైనా సరే అంకురిత దీక్ష, పట్టుదలతో సాధన చేస్తే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధనలు : ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదవుకుటున్న విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నారని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. పదవీ విరమణ చేస్తున్న గెజిటెడ్ హెడ్ మాస్టర్ డా. ఎం. సుగుణ, హైకోర్ట్ న్యాయవాది యుగేందర్ రెడ్డి దంపతులకు ఆయన శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇక్కడ రోజు 1000 మంది విద్యార్థుల నడుమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించిన డా. సుగుణ పదవీ విరమణ సహజమే అయినా పాఠశాలకు , ఆమెకు తీరని లోటే అన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలో గడిపే ఉపాధ్యాయులు విద్యార్థులందరు తమ పిల్లలే అన్న భావనతో పని చేస్తారని గుర్తు చేశారు.

**డా. సుగుణ సేవలు అభినందనీయం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి**

రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ ను ఉత్తమ స్థానంలో నిలపడానికి ఆ పాఠశాల హెడ్ మాస్టర్ గా డాక్టర్ సుగుణ చేసిన సేవలు అభినందనీయమని రంగారెడ్డి, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి కొనియాడారు. తాను ఎమ్మెల్సీగా గెలిచాక మొట్టమొదట రాజేంద్రనగర్ పాఠశాలలో విద్యార్థులకు తన సొంత నిధులతో హెడ్ మాస్టర్ సుగుణ సమక్షంలో టెబుల్స్ సమకూర్చానని గుర్తు చేశారు. ఇక పై కూడా పాఠశాల ఉపాధ్యాయులు కోరిన మేర ప్రభుత్వం తమకు నిధులు మంజూరు చేస్తే విద్యార్థుల సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.

## ఉపాధ్యాయులకు ఆదర్శనీయం జిహెచ్ఎం డా. సుగుణ : రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు

రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ డాక్టర్ పి. సుగుణ ఆదర్శనీయురాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు అన్నారు. పదవీ విరమణ సభలో పాల్గొన్న ఆయన డా. సుగుణ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా డిఈవో పి. సుశీంద్రరావు మాట్లాడుతూ తాను రాజేంద్రనగర్ పాఠశాలకు నాలుగు సార్లు ఆకస్మీక తనిఖీకి వచ్చానని, తాను వచ్చిన ప్రతిసారి హెడ్ మాస్టర్ గా తన కర్తవ్య విధి నిర్వాహణలో పాఠశాలలోనే డా. సుగుణ నిమగ్నమై ఉండడం ప్రత్యక్షంగా గమనించాని చెప్పారు. పలు మార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఆమె అవార్డులు అందుకున్నారని, డా. సుగుణ పదవీ విరమణ పాఠశాలకు పెద్ద లోటు అని ఆయన అన్నారు. విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ చూపిన ఆమెకు తన సొంత పిల్లలు దేశంలో అత్యుత్తమ స్థానాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే అవకాశం ఆ భగవంతుడు కల్పించాడని తాను భావిస్తున్నట్లు డిఈఓ తెలిపారు. ఒక ప్రధానోపాధ్యాయురాలు పదవీ విరమణ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. అది ఆమె అంకితభావంగా చేసిన సేవలకు గుర్తింపు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్, రాష్ట్ర డిజిపి కార్యాలయానికి చెందిన ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగదీశ్వర్, సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, వెంగళ సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. గరిధర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హన్మంత్ రావు, రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం అద్యక్షుడు ఎ. క్రిష్ణ తోపాటు వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రవికుమార్ గుప్త, రాజేంద్రనగర్ హైస్కూల్ ఇంచార్జీ హెడ్ మాస్టర్ జయ శ్రీనివాస్, హెడ్ మాస్టర్లు , ఉపాధ్యాయులు మధులత, పద్మ, నర్సింహా చారి, సుజాత, రోహిత్ రెడ్డి, బాబురావు, అనంతచారి, వెంకటయ్య, ఝాన్సీ రాణి, నవనీత, వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ గోషామహాల్ జిల్లా అధ్యక్షుడు వై. శ్రీధర్, ఆ పాఠశాల 1982-83 ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు వై. చిన్మయానందస్వామి, క్రిష్ణారావు, వై. వివేకానంద స్వామి, బీజేపీ నాయకులు బాబురావు, మంత్రి శేఖర్, సంజీవ, పెంటయ్య, సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు లలీత్ , పలుగుచెరువు మహేష్ , రగడంపల్లి శ్రావణ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు జగన్మోహన్ రెడ్డి, శరవణ్ కుమార్, పి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ నాయకులు రహీం షరీఫ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 31(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు రహీం షరీఫ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై రహీం షరీఫ్ కు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేపించి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, కావలి బుగ్గ రాములు, రాపర్తి బుచ్చయ్య గౌడ్, గార్లపాటి వెంకటేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మహమ్మద్ హర్షద్, సజ్జు, తదితరులు పాల్గొన్నారు

## పుట్టిన ఆడబిడ్డకు ఆర్థిక సాయం అందించిన మాజీ జెడ్పిటిసి

**గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన నాయకుడు.**

**మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త**



**ప్రభాత సూర్య నర్సాపూర్ జనవరి31:** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రముఖ సంఘ సేవకులు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త ఇచ్చిన హామీ మేరకు పుట్టిన ఆడబిడ్డకు 15000 పదిహేను వేల రూపాయల ఫిక్సుడు డిపాజిట్ బాండ్ శనివారం చిన్నారి తల్లిదండ్రులు బేబీ శాలిని నవీన్ లకు అందజేశారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బాగంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో పుట్టిన ఆడబిడ్డకు 15000 పదిహేను వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను వారి ఉంటుంబ సభ్యులకు అందించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచి రాజి పేట వెంకటేశ్,ఉప సర్పంచి ఇసుగారి మల్లేశం, పెద్ద గొట్టిముక్కల సర్పంచి నవీన్,గ్రామ అధ్యక్షులు లక్ష్మీ నర్సయ్య, పాలకవర్గ సభ్యులు పోచా గౌడ్,కొండల్,సింహం,రామా గౌడ్,వెంకటేష్,రమేష్,పైనమ్ యాదగిరి,అశోక్, గొండా స్వామి,నాగ రాజు,జంగం నాగేష్,జంగం సురేష్,ప్రవీణ్, పోచయ్య, మహేష్ గుప్త యువసేన సభ్యులు పాల్గొన్నారు.




## ఇస్నాపూర్ మున్సిపాలిటీ సమీక్షా సమావేశం

**పటాన్చెరు జనవరి 31 ప్రభాత సూర్య:** మండలం లోని ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి తో కలిసి ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం గ్రామ ఎన్నికల ఇంచార్జ్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ అనంతరం బీఫాం అందజేతకు సంబంధించిన ఏర్పాట్లపై బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడిల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమీక్ష సమావేశంలో ఎన్నికల వ్యూహాలు, సమన్వయం, పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో లక్డారం ఇంచార్జ్ చంద్రశేఖర్ రెడ్డి , రుద్రారం కుమార్ గౌడ్, మేరాజ్ ఖాన్, సందీప్ , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదావిధిగా ప్రజావాణి కొనసాగింపు: :జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 31:** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీన యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## సిపిఐ పార్టీ చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు సిపిఎం పార్టీలో చేరిక



**మిర్యాలగూడ, జనవరి 31:-( ప్రభాత సూర్య):** సిపిఐ పార్టీకి చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు ఎఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.సయీద్ పి.సోమయ్య, రమేష్, వి.వెంకన్న, అఫ్రాబేగంలు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎంలో చేరారు. వారికి సిపిఎం కండువా కప్పి రంగారెడ్డి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా పోరాటాల నిర్వహిస్తున్న సిపిఎంలో ప్రజల హక్కులు, పరిష్కారమవుతాయనే నమ్మకం తోటి సిపిఎంలో వస్తున్న వారికి అందరికీ ప్రత్యేక ఆహ్వానమన్నారు.దేశంలో మతాన్ని అడ్డం పెట్టుకొని పాలించాలనే కపటబుద్ధి కలిగిన మోడీ అమెరికా ముందు మోకరిల్లి దేశ సార్వభౌమాత్వాన్ని తగ్గించే విదంగా పాలన కొనసాగిస్తున్న ఈ పరిస్థితి లలో లౌకిక శక్తులు అన్ని ఏకం కావాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాలయాపనతో ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ప్రజాహక్కుల సాధన కోసం భవిష్యత్తులో జరిగే పోరాటాలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఎన్ఎస్పీ క్యాంపు సిపిఎం అభ్యర్ధిగా సయీద్ ను రంగారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, కోటిరెడ్డి, బాబు, చోటు పాల్గొన్నారు

## అనాధ శవానికి అంత్యక్రియలకు ఆర్థిక సహకారం అందించిన మాద్రి పృథ్వీరాజ్



**పటాన్చెరు జనవరి 31ప్రభాత సూర్య:** మండలం లోని బొల్లారం జిహెచ్ఎంసి పరిధిలోని ఒక కంపెనీలో సెక్యూరిటీగా పని చేస్తున్న సుమారు 52 సంవత్సరాల వ్యక్తి ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గుజరాత్‌కు చెందిన అర్జున్ రామ్ కు ఇక్కడ ఎలాంటి బంధువులు లేకపోవడం, ఉన్న ఒక్క కూతురు ఫోన్ ద్వారా చేసిన విజ్ఞప్తి మేరకు, ఎమ్. డీ. ఆర్. ఫౌండేషన్ ఆయనకు కుటుంబంగా మారింది. పేదరికం కారణంగా తక్షణం రావడం సాధ్యం కాదని తెలిపిన కూతురి మనోవేదనకు స్పందించి, ఆయనను తమ ఇంటి మనిషిగా భావించి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. జీవితం ముగిసినా, గౌరవం ముగియకూడదు. మానవత్వమే,ఎమ్. డీ. ఆర్. ఫౌండేషన్ గుర్తింపు.

# మునుపెన్నడూ లేని విధంగా మినీ మేడారం

### అమీన్ పూర్ సమ్మక్క సారలమ్మ జాతర మూడో భక్తులతో కిడకిటలాడింది.

### భక్తులు అమ్మవార్లకు బండారాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు

**అమీన్ పూర్ జనవరి 31ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లోని సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగవైభవంగా మూడు రోజులుగా జరుగుతోంది. అమ్మవార్లను హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ ఉమ్మడి జిల్లాల నుంచి ఇప్పటి వరకు 8 లక్షల మంది దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్లు ఆలయ నిర్వాహకురాలు అమ్మ తపస్వీ వెల్లడించారు. 20 ఏండ్ల క్రితం అమీన్ పూర్ ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ గద్దెలను ఏర్పాటు చేయాలని అమ్మవారు తన కలలోకి వచ్చి చెప్పడంతో గద్దెలను ప్రతిష్టించి జాతర నిర్వహిస్తున్నామని చెప్పారు. మూడో రోజు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద అమ్మ తపస్వీ తపస్సు చేసి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు బొట్లు పెట్టి ఆశీర్వదించారు. శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జాతర జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నీ లంబిక్ష పతి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదాలు పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ పట్టణంలో28-1-26 నుండి మూడు రోజులపాటు





మా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాము, తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా తడ్వాయి మండలంలో ఉన్న మేడారం అనే ఆటవిక గ్రామంలో జరుగుతుంది. సమ్మక సారలమ్మ వార్ల జాతరను మాస శుద్ధ పౌర్ణమి రోజున లక్షలాదిమంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు మేడారంలో మరియు అమీన్పూర్ పట్టణం లో జాతర నిర్వహించడం జరుగుతుంది, అంత దూరం వెళ్ళని భక్తులు కర్ణాటక మహారాష్ట్ర హైదరాబాద్ నలుమూలల గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు విచ్చేసి దర్శించుకుని కోరికలను నెరవేర్చుకుంటారు ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా తలనీలాలు సమర్పించుకోవడానికి స్థలం, మహిళలకు టాయిలెట్ మొబైల్ ను అందుబాటులో ఉంచాము అని అన్నారు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి వైస్ మున్సిపల్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అమీన్పూర్ కమిషనర్ గార్ల సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ తపస్వి ఆలయ అధ్యక్షుడు నీలం బిక్షపతి ముదిరాజ్, మల్లికార్జున్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 31 :** జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. శనివారం దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ కు పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఎక్స్‌పోజర్ విజిట్ జీహెచ్ఎంసీ తీసుకెళ్ళింది.ప్రతి సర్కిల్ నుంచి ముగ్గురు చొప్పున సుమారు 180 మందిని 6 బస్సు ల ద్వారా ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ సందర్శనకు జీహెచ్ఎంసీ అధికారులు తీసుకెళ్లనున్నారు.ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ విజిట్ కొనసాగుంది.ఈ విజిట్ ద్వారా ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని జీహెచ్ఎంసీ పరిచయం చేయనుంది.చాలా మంది పిల్లలు తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను సందర్శించను న్నారు.ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ–సెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగించేలా జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది.జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల పిల్లల ను ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్ ఎక్స్పొజర్ విజిట్ కు తీసుకెళుతుండడం పట్ల జిహెచ్ఎంసిని పలువురు ప్రశంసిస్తున్నారు.




## ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం - సన్మాన గ్రహీత చిలుకూరి వెంకటేశం

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం టీఎన్జీవో భవన్లో శనివారం సాంఘిక సంక్షేమ వసతిగృహ సహాయ అధికారి చిలుకూరి వెంకటేశం పదవి విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా వార్డెన్ అధికారుల సంఘం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ బాలుర వార్డెన్ సత్యనారాయణ మాట్లాడారు. 40 సంవత్సరాలు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖలో పనిచేస్తూ నేడు పదవీ విరమణ పొందుతున్న చిలుకూరి వెంకటేశం కు శుభాకాంక్షలు తెలిపారు. వారు నీ గర్వి, శాంత స్వభావం, అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి, వారు పదవీ విరమణ పొందిన అనంతరం తమ శేష జీవితం కుటుంబం తో గడపాలని. వారి అనుభవాన్ని సమాజ సేవలు, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని నేడు వృత్తి బాధ్యతల నుండి వైదొలిగి ప్రవృత్తి మార్గం వైపు పయనిస్తూ విశ్రాంతి పొందటమే కానీ వ్యక్తి నుండి కాదని తెలిపారు, సన్మాన గ్రహీత చిలుకూరి వెంకటేశం మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల సమయపాలన, నిరంతరం సలహాలు తీసుకుంటూ వృత్తిలో మంచి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. సహకరించిన నా శ్రీమతి శోభారాణి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శోభారాణి,హరీష్ కుమారుడు, వంశవర్ధన్, సత్యవాణి, ఆద్య మాట్లాడారు మా నాన్న కష్టపడి ఉద్యోగం సాధించి ఈరోజు పదవి విరమణ పొందుతున్నందుకు ఎంతో సంతోషం గా ఉందని ఇప్పటినుండి వారి బాగోగులు నేను చూసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి, మొన్నలకొండ జిల్లా హాస్టల్ వార్డెన్ సంఘం అధికారులు, నేలపట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## ఆచర్లగూడెం కుర్రోడు నవీన్ కు ఫోటోగ్రఫీలో బహుమతి

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా వాసి జగన్ ఆధ్వర్యంలో మోతుగూడెంలో జనవరి 28, 29,30, మూడు రోజులు జరిగిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ వర్క్ షాప్ లో నిర్వహించిన స్పాట్ కాంపిటీషన్ నందు నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం గ్రామానికి చెందిన నవీన్ కి గ్లామర్ నందు మూడో బహుమతి పొందారు.విశాఖపట్నం చెందిన ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ బి కే అగర్వాల్ మరియు ఖమ్మం పట్టణ సీనియర్ ఫోటోగ్రాఫర్ శ్రీనివాసరావు వర్క్ షాప్ నిర్వాహకులు జగన్ ఆధ్వర్యంలో ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొని మెళుకువలు నేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్జిలుగా వ్యవహరించిన రవికుమార్ (తెనాలి) మరియు ప్రసాద్ (విజయవాడ) 15 మందికి మూడు విభాగాల్లో అవార్డులు మరియు భద్రాచలం చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్కే షరీఫ్ మెమోరియల్ అవార్డును జడ్జిమెంట్ చేశారు.ఈ అవార్డు కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట కోశాధికారి తిరుపతిరావు పాల్గొని అవార్డు గెలిచిన అభ్యర్థులకు సర్టిఫికేట్ మరియు అందజేశారు.





## సేంద్రీయ వ్యవసాయం దాని ప్రాముఖ్యత గురించి మాట్లాడుతున్న భాద్యత ఫౌండేషన్ ఫౌండర్ చంద్రశేఖర్...

**తుర్కపల్లి జనవరి 31 ప్రభాత సూర్య:** తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయితి వద్ద ఈరోజు రాత్రి నిర్వహించిన, శ్రీనిధి క్యాంపు ఆధ్వర్యంలో భాద్యత ఫౌండేషన్ ఫౌండర్ చంద్రశేఖర్ . సేంద్రియ వ్యవసాయం దాని సాగు నాణ్యత దిగుబడి ఎలా పెంచాలి అనే అంశం పై మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయంలో క్రిమిసంహారక కృత్రిమంగా తయారుచేసిన (జీవామృతం,మునగాకు,వేపాకు)వంటి వాటిని మందులుగా వాడాలని వాటివాడకం గురించి చెప్పారు. అదేవిధంగా భూమి లోపల పండే పంటలు కందగడ్డ,పసుపు,వంటి వాటిని సాగు చెయ్యాలని, సేంద్రియ వ్యసాయంలో దిగుబడి తగ్గినా,దాని రాబడి పెరుగుతుంది అని చెప్పారు. ప్రతిసారి ఒకే పంట కాకుండా వేరు వేరు రకాల పంటలను పండించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలో సంవత్సరానికి 3 లక్షల వరకి రాబడి వస్తుందని చెప్పారు. అదేవిధంగా ఒకేరకం కూరగాయలు కాకుండా 10 రకాల కూరగాయలు సాగుచేసి వాటిని సంవత్సరం పొడవునా అందించాలని కోరారు. ఈ కారిక్రమలో ఏఈఓ (అగ్రికల్చర్ ఆఫీసర్)తిరుమలరావు,గ్రామ సర్పంచ్ లక్ష్మీరాంరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల 507 నామినేషన్ అభ్యర్థులలో రెండు నామినేషన్ తిరస్కరణ



**మిర్యాలగూడ , జనవరి 31:- (ప్రభాత సూర్య):** మునిసిపల్ ఎన్నికలు -2026లో భాగంగా మిర్యాలగూడ మునిసిపాలిటీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో రెండు నామినేష న్లను రిటర్నింగ్ అధికారులు తిరస్కరించారు. 48 వార్డులకు 327 మంది 507 నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా రిటర్నింగ్ అధికారులు పరిశీలించిన అనంతరం వాటిలో ఇద్దరి నామినేషన్ పత్రాలు తిరస్కరింప బడ్డాయని జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం 325మంది అభ్యర్థుల 505 నామినెషన్లు సక్రమంగా ఉన్నాయని ఆర్ఓలు తెలిపారన్నారు.

## కె సి ఆర్ కు సిట్ నోటీసు పట్ల నేడు బిఆర్ఎస్ నిరసన



**మిర్యాలగూడ,జనవరి 31:- ప్రభాత సూర్య) :** తెలంగాణ ఉద్యమ నేత,బిఆర్ఎస్ వ్యవస్తాపాకులు కె సి ఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి ఒకటిన మిర్యాలగూడ లో నిరసన కార్యక్రమంకు భారీగా కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు కోరారు. బి ఆర్ ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అన్నభిమోజు నాగార్జునచారి, యువనేత నల్లమోతు సిద్దార్ధ, పెద్ది శ్రీనివాస్ గౌడ్, నారాయణ రెడ్డి, హాతిరాం నాయక్,, కట్టా మల్లేష్ గౌడ్, బాలాజీ నాయక్, కుర్ర శ్రీను నాయక్, మక్దుం పాషా, మాజీద్, ఐల వెంకన్న, దైదా సత్యం, పెండ్యాల పద్మ, బిఆర్ఎస్ పార్టీ వార్డు అభ్యర్థులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలి

**ప్రతి వెయ్యి మందికి ఒక గ్రామీణ వైద్యుడిని నియమించి గౌరవ వేతనం ఇవ్వాలి**

**తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 12వ మహాసభలో స్పర్శ సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు కాకి భాస్కర్, ప్రముఖ సీనియర్ అడ్వకేట్, తెలంగాణ ఉద్యమ నేత మేకల సుగుణారావు**



**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి):** తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 12వ మహాసభలో స్పర్శ సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు కాకి భాస్కర్ ప్రముఖ సీనియర్ అడ్వకేట్ తెలంగాణ ఉద్యమ నేత మేకల సుగుణారావు లు అన్నారు. తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ హసన్ జనరల్ సెక్రటరీ షేక్ జానిమియా ల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఖమ్మం నగరంలోని టిటిడిసి కార్యాలయంలో శనివారం తెలంగాణ మైనారిటీ గ్రామీణ వైద్యుల సంఘం 12వ మహాసభ ఘనంగా జరిగింది. ఈ సభకు జిల్లా నలుమూలల నుండి మైనారిటీ గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని సభను ఉత్సాహభరితంగా నడిచేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ హసన్, జనరల్ సెక్రటరీ షేక్ జానిమియా లు మాట్లాడుతూ మైనార్టీ గ్రామీణ వైద్యుల సహకారంతో మైనార్టీలకు సంక్షేమ అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కొత్త గ్రామీణ వైద్యులకు అవకాశం కల్పించాలని శిక్షణ పూర్తి అయిన వారికి సర్టిఫికేట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ వైద్యులకు శిక్షణ నిర్వహించడానికి ప్రభుత్వం వెంటనే బడ్జెట్ విడుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని



సూచించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు వైద్యరూపంలో సేవలందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ పథకాలలో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. అదేవిధంగా గ్రామీణ వైద్యులకు చట్టభద్రత కల్పించి ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వెయ్యి మందికి ఒక గ్రామీణ వైద్యుడిని నియమించి గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలనీ గ్రామీణ వైద్యులపై పెట్టిన కేసులను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు బేషరతుగా విరమించుకోవాలన్నారు. తెలంగాణ హెల్త్ మినిష్టర్ రాజనరసింహ ఇటీవల శాసన మండలిలో మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని హామీ ఇచ్చారని అదే మాటకు కట్టుబడి శిక్షణను ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ గ్రామీణ వైద్యులపై ప్రభుత్వం అక్రమంగా ఎటువంటి కేసులను నమోదు చేసినా ఉచితంగా న్యాయ సహాయం చేస్తానని ప్రముఖ అడ్వకేట్ మేకల సుగుణరావు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ హసన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ నజీరుద్దిన్ జిల్లా కోశాధికారి షేక్ బాబుసాహెబ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాసీం షేక్ చాంద్ పాషా జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ ఆషా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మహ్మద్ సాహెబ్ ప్రచార కార్యదర్శులు షేక్ అమీర్ షేక్ జాని (శ్రీరాంగిరి) షేక్ ఇసాక్ పాషా కార్యదర్శులు షేక్ అబ్దల్ షేక్ మస్తాన్ పాషా షేక్ షాజహాన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు షేక్ మన్సూర్ అలి షేక్ నబి షేక్ రబ్బాని షేక్ అలీ యండి మహిమూద్, షేక్ అహ్మద్ పాషా షేక్ వలి షేక్ నబి షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.....




**ఆలేరు జనవరి 31 ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయం లో శనివారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రధానాచార్య బండి రాజుల శంకర్ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే పాఠశాలల పాత్ర కీలకమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. తల్లిదండ్రుల తరువాత ఆ పిల్లల క్షేమాన్ని, ఉజ్వల భవిష్యత్తును కోరుకునేది విద్యాబుద్ధులను నేర్పే గురువు మాత్రమే. అందుకే గురువుకు అంతటి ఉత్కృష్టమైన స్థానాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ ఉత్సవంలో వివిధ పదవులు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా తరిగొప్పుల సాయి చంద్, ఎం.పి గా అమిత్ శ్రీ వాత్సవ్, ఎం.ఎల్.ఏగా గోరంట్ల అక్షయ్, డిఇఓగా పంజాల వైష్ణవి , డిప్యూటి డిఇఓ గా సూదగాని కీర్తన, ఎంఇఓ పేరబోయిన ప్రణయ్, ప్రిన్సిపాల్ గా లోచారపు సంజన, వైస్ ప్రిన్సిపాల్ గా తోట శివ, కలెక్టర్ గా కాంసాని జశ్వంత్, డాక్టరుగా బడే ప్రణతి, ఉపాధ్యాయులుగా ముస్కె బాలశ్రీదేవి, నాలోజు శ్రీలక్ష్మి, చింతకింది సాయి లహరి, రాసమల్ల రోష్మిక, పత్తి వైశాలి, బుడిగె పూజ, మధు , మనోజ్, వేణుగోపాల్, సాయిరాఘవేంద్ర, అజయ్ , సామ్యూల్ తదితరులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, వేముల భవాని, ఎం.మౌనిక, కొండ స్వాతి, సిరికొండ పద్మలత, యెలగందుల మమత పాల్గొన్నారు.

## దాత సహకారంతో స్మశాన వాటికలో మరమ్మత్తులు




**ఆలేరు, జనవరి 31, ప్రభాతవార్త :** ఆలేరు పట్టణ కేంద్రంలోని స్మశాన వాటికలో దాత మాజీ కౌన్సిలర్ సంఘు భూపతి సహకారంతో మరమ్మత్తులు చేపట్టారు మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ పక్కన ఉన్న స్మశాన వాటికలో వీధి దీపాలు లేకపోవడం వల్ల అంత్యక్రియలు నిర్వహించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ఆయన గమనించి స్మశాన వాటిక గ్రామానికి దూరంగా ఉండటంతో పాటు అక్కడ చీకటి ఎక్కువగా ఉండటం కంపచెట్లు విపరీతంగా పెరగటం ముళ్ళు గాజు పెంకులు చెత్త చెదారం పేరుకుపోవడం వల్ల కాలినడకన కూడా కష్టంగా మారిందని స్థానికుల ఆవేదన మేరకు సొంత నిధులతో మరమ్మత్తు పనులను చేయించారు ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండా తన సొంత ఖర్చులతో స్మశాన వాటికలో కరెంటు పోల్లు పాటించి వెలుతున్న ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మంగ నరసింహులు, చెక్క రవికుమార్, కర్రె అజయ్, బండ్రు రాము,కొమ్ము శ్రవణ్,పల్లె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రటరీ యాట విజయలక్ష్మి.........



**ఆలేరు జనవరి 31 ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం రోజున మాజీ ప్రభుత్వవిఫ్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి జిల్లా మహిళ సెక్రటరీ యాట విజయలక్ష్మి ని బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి సొంతగూటికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ పసుల ప్రభాకర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పస్పూరి శంకరయ్య ,మాజీ ఎంపీపీ క్యాసగల్ల అనసూయ, కొలుపుల హరినాథ్, మాదని ఫిలిప్స్ ,ఆడెపు బాలస్వామి, గ్యాదపాక నాగరాజు. కుండే సంపత్ కుమార్ ,. బింగి లతా రవి, యాట శివ, మొర్తల సునీత రమణారెడ్డి , మోతే కనకమ్మ వెంకటేష్ , చింతకింది రేణుక, రాయపురం శ్రీనివాస్, చెక్కిళ్ళ రవీందర్, ఐలి కృష్ణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిణయ వేడుక.. పరిమళ వేదిక





## తిరుపతమ్మ కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

### నేటి నుంచి పెద్ద తిరునాళ్లు ప్రారంభం

**సూర్యాపేట/ ప్రభాత సూర్య :** రాష్ట్ర ప్రజలచే విశేష పూజలు, అపార భక్తిశ్రద్ధలు అందుకుంటున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి ప్రథమ (పెద్ద) తిరునాళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవారి తిరునాళ్లు ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం కానుండగా, ఈ వేడుకలకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ పరిసరాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. తిరునాళ్ల నిర్వహణకు సంబంధించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో, ఈఈ, ఎల్, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత వంటి ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆలయం మొత్తం విద్యుత్ దీప కాంతులతో మెరిసిపోతుండగా, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ వారి కళ్యాణ మహోత్సవానికి భారీ ఎత్తున కళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు. భక్తులు దూరం నుంచే కళ్యాణాన్ని తిలకించేలా కళ్యాణ మండపం పరిసర గ్రామాల్లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా, టీవీ ఛానళ్ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించే అవకాశాన్ని కల్పిస్తున్నారు. కళ్యాణ మహోత్సవం పలు జిల్లాల ప్రజలకు విస్తృతంగా తెలిసేలా ఇబ్రహీంపట్నం, ఖమ్మం జిల్లా బోనకల్లు, చిల్లకల్లు, ముండ్లపాడు, మక్కపేట క్రాస్ రోడ్స్ ప్రాంతాల్లో జాతీయ రహదారిపై ఆకర్షణీయమైన స్వాగత ద్వారాలను ఏర్పాటు చేశారు. ఈ స్వాగత ద్వారాలు భక్తులను ఆహ్వానిస్తున్నట్లుగా దర్శనమిస్తూ తిరునాళ్లకు మరింత వైభవాన్ని చేకూరుస్తున్నాయి.

**ప్రధాన అర్చకులు వసంత అయ్యగారు భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ---**

తిరునాళ్ల సందర్భంగా భక్తులంతా క్రమశిక్షణ పాటించాలని, ఆలయ నియమ నిబంధనలను గౌరవించాలని సూచించారు. అమ్మవారి దర్శనం, కళ్యాణోత్సవ సమయంలో తోపులాటకు తావివ్వకుండా స్వచ్ఛంద సేవకులు, ఆలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. మహిళలు, వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తుల భద్రతే ఆలయ యాజమాన్యానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని ప్రార్థించారు.

# సీజేఐ రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి!

## ఎం.శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి. ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ......



**ఆలేరు జనవరి 31 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో శనివారం రోజున స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి, మందగమనానికి ట్రేడ్ యూనియన్లే కారణమన్న ప్రచారాన్ని సీజేఐ స్వయంగా ప్రస్తావించడం తీవ్రమైన విషయంగా ఐ ఎఫ్ టి యు భావిస్తుందని పేర్కొన్నారు. అంతేకాక, నిరుద్యోగాన్ని కారణంగా చూపుతూ కనీస వేతనాలను అవసరం లేనివిగా పరిగణించడం మరింత ఆందోళనకర మైనదిగా, ఊహించలేనిదిగా ఉందని అన్నారు.. ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో భారత కార్మిక వర్గ ఉద్యమాలు సాగించిన పోరాటాల వల్లనే రాజ్యాంగంలో పొందుపరిచన మౌలిక హక్కులలో ఒకటైన సంఘటిత మయ్యే హక్కు వంటి హక్కులు సాధ్యమయ్యాయని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించి, అమలు చేయాల్సిన బాధ్యత సీజేఐకూ, సుప్రీంకోర్టుకూ ఉందని చెప్పారు. కార్మిక ఉద్యమాల, పోరాటాల వత్తిడితోనే చట్టబద్ధమైన వేతనాలు, సంక్షేమ హక్కులు సాధించుకున్నామని, అయితే,నేడు కార్పొరేట్ వర్గాలు,పెట్టుబడిదారులు ఈ చట్టాలన్నింటినీ నిర్లక్ష్యం చేస్తూ ఉల్లంఘిస్తున్నాయని. భద్రతా నిబంధనలను ఒక విదేశీ బహుళజాతి సంస్థ ఉల్లంఘించిన ఫలితంగా, అలాగే ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ నివేదికను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టడం వల్లే భోపాల్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద పారిశ్రామిక విపత్తు చోటుచేసుకుందని. ఇలాంటి ఉద్దేశపూర్వక విపత్తులు ప్రతిరోజూ జరుగుతున్నాయన్నది ని వాస్తవం అని,అందువలన వందలాది,వేలాది కార్మికుల ప్రాణాలు బలవుతున్నాయని అన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నాలుగు కార్మిక చట్టాల (లేబర్ కోడ్స్) ద్వారా కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేస్తోందని. భారతదేశ పాలన మొత్తం కార్పొరేట్, మూలధన వర్గాల వైపే నిలిచిందని. ఇలాంటి పరిస్థితుల్లో సుప్రీంకోర్టు కూడా అదే వైఖరిని తీసుకుంటే అది అత్యంత విచారకరమని, ఈ విషయంలో, తన స్థితిని పునః పరిశీలించి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఈ నేపథ్యంలోనే ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక వర్గ సార్వత్రిక సమ్మె ను దేశ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, కల్లెపు చంద్రయ్య, యెలగందుల సిద్దులు, ఊరడి రామచంద్రు, బుషె శ్రీశైలం,కుర్రి మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జనజాతర

అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజన సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల పనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం పనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వసదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు.



# ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి

**ఆలేరు ,జనవరి 31, ప్రభాతవార్త :** ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఆలేరు రెవిన్యూ డివిజన్ పోరాట సమితి కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనం వద్ద అఖిలపక్ష కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ఐదు సంవత్సరాలుగా అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, మహేందర్ రెడ్డి స్థానిక గెస్ట్ హౌస్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి ఆలేరును త్వరలోనే రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని అధికారికంగా ప్రకటించినప్పటికీ అది అమలు కాలేదని గుర్తు చేశారు. ఫలితంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వారిని తిరస్కరించారని తెలిపారు. అలాగే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో, అలాగే ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచార సభల్లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడమే తప్ప, ఆ దిశగా ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఓట్లు దండుకోవడం కోసం మాత్రమే ప్రతీ ఎన్నికల సందర్భంగా ప్రకటనలు చేయడం కాకుండా, ఇచ్చిన హామీని చేతల్లో చూపించాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. ఇప్పటికైనా ఆలేరు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరింది. లేనిపక్షంలో మున్సిపల్ ఎన్నికల అనంతరం ఉద్యమ కార్యచరణ ప్రకటించి, పెద్ద ఎత్తున ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. ఈ సమావేశంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరు వీరేశం, కో-- కన్వీనర్లు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, వడ్డెమాను నరేందర్, కంతుల శంకర్, చౌట బోయిన కనకయ్య, కామెడి ఉప్పలయ్య, కల్లెపు వడ్డవయ్య, కమిటీకార్ అశోక్, మోదిగాడి రమేష్, ఎలుగల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్,మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణపరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,నోడల్ అధికారులు శ్రీనివాసాచారి జగన్ మోహన్ రెడ్డి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, భారతి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ చైర్మన్లు ప్రమాణ స్వీకారం.

శిరివెళ్ల: సిరివెళ్ల కోటపాడు మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం మరియు శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాలకు సంబంధించిన ఆలయ చైర్మన్ ల నియామకం ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగింది. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ గా శ్రీమతి కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి ఎక్స్ ఆఫీసులో మెంబర్గా శ్రీ పి. శ్రీనివాసచార్యులు ధర్మకర్తలుగా కల్లూరి అలేఖ్య, చిలకల శ్రీదేవి, బోయ శివపార్వతి, చాకరజాముల సుబ్బయ్య, ఎర్రగుడి నాగేశ్వరమ్మ , కేడం వెంకటలక్ష్మమ్మ . శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ గా బోయ మారినాయుడు, కో అప్షన్ మెంబర్ గా తంబళ్ల శివప్రసాద్, ధర్మకర్తలుగా మల్లు పృథ్వీ రాజ్ కుమార్ రెడ్డి, మల్లెల మల్లేశ్వరమ్మ,జి రెడ్డి చిన్న సుబ్బారెడ్డి, చాకరజావేముల వెంకటరమణ, చిలుకల లత, రాగిపోగుల ఓబులమ్మ. తదితర ఆలయాలకు సంబంధించిన చైర్మన్ లతో ధర్మకర్తలతో దేవాలయ ఇన్స్పెక్టర్ మరియు గ్రూప్ దేవాలయాల ఈఓ ప్రమాణ స్వీకారం చేపించి వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ చేతుల మీదుగా నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి మరియు మాజీ సర్పంచ్ శేష ఓబులరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో నియామక పత్రాలను ధర్మకర్తల మండలికి అందజేశారు, ముందుగా మంగళ వాయిద్యాలు, బంతిపూల వర్షం మధ్య స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి శేష ఓబులరెడ్డి చింతకుంట్ల బూసిరెడ్డి ప్రస్తుతం చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన శకుంతలమ్మ మారినాయుడు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రూప్ దేవాలయాల ఈవో మరియు ఇన్స్పెక్టర్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మను మారి నాయుడులను స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు నేడు పాలకమండలి చైర్మన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని ఆలయాల పవిత్రతను ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.